1993
నుండి
నిరంతర
ప్రచురణ
శ్రీఖర :కార్తీకము
నవంబరు 2011

తెలుగుజాతి పత్రిక

# నడుస్తున్న చరిత్ర

వెల : రూ.10/-

మన సాంస్కృతిక చిహ్నాలు
మన కళ్లముందే కుప్పకూలడం
మనం చూస్తున్న,
చూడబోయే విషాదం...
మొన్న శ్రీకాళహస్తి,
నిన్న బాపట్ల, రేపు రామప్ప,
పాపికొండలు,
అమరావతి గోపురం,
బుద్ధవిగ్రహం.. ఇంకా ఎన్నో...







గురజాడ 'కన్యాశుల్కం'
రంగస్థలంపై కనిపించని
చిన్నమ్మి 'సుబ్బి'



కస్తూరి రంగని
తెలుగింట నిలిపిన
అల్లూరి వేంకటాద్రిస్వామి





- తమిళ కవిత్రయంలో ఇద్దరు తెలుగువారేనా?
- అభ్యర్థులకు జవాబు పత్రాలు పరిశీలించే హక్కుంది
- చెంచుల బతుకుకత-9
- మాండలిక కత

# తెలుగుకోసం - ఐ.టి. శాఖలో పనిచేసి చూపిన మంత్రి శ్రీ పొన్నాల లక్ష్మయ్య, విద్యాశాఖలో తన వంతు పని చేస్తానన్న మంత్రి శ్రీ కొలుసు పార్థసారథి





ఏప్రిల్ 16న హైదరాబాదులో, సెప్టెంబరు 28, 29, 30లలో అమెరికాలోని సిలికాన్‌వ్యాలీలో సిలికానాంధ్ర, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సమాచార సాంకేతిక శాఖ కలిసి నిర్వహించిన సదస్సులు, పట్టుదలగా సాగించిన కృషివల్ల ఇంటర్నెట్‌లో తెలుగు పూర్తిస్థాయి వినియోగం విషయంలో అద్భుతమైన పురోగతినే సాధించారు. ఈ వివరాలను అక్టోబర్ సంచికలో ఇచ్చాము. అతితక్కువ వ్యవధిలో ఇంతటి విజయవంతమైన కృషికి బాధ్యులైనవారందరినీ పిలిచి, విజయోత్సవ సభను నవంబరు 5న ఏర్పాటు చేయించారు ఈ పనికంతా కీలకంగా, సారథిగావున్న శ్రీ మండలిబుద్ధప్రసాద్. సమాచార సాంకేతికశాఖ మంత్రి శ్రీ పొన్నాల లక్ష్మయ్య ముఖ్య అతిథిగా విజయవాడ హోటల్ ఐలాపురంలో కృష్ణాజిల్లా రచయితల సంఘం నిర్వహించిన ఈ సభలో మంత్రి శ్రీ పొన్నాలతోపాటు మాధ్యమిక విద్యాశాఖమంత్రి కె. పార్థసారథికూడా పాల్గొన్నారు. శ్రీ బుద్ధప్రసాద్ అధ్యక్షత వహించగా రాష్ట్రసాంకేతిక సలహామండలి సభ్యులు శ్రీ పేరి భాస్కరరావు, శ్రీ గారపాటి ఉమామహేశ్వరరావు పాల్గొని అంతర్జాతీయ సదస్సు చేసిన నిర్ణయాలను, సాధించదలచుకొన్న లక్ష్యాలను వివరించారు. ఆ వివరాలను ఈ సంచిక 13 వ పుటలో చూడండి. ఇద్దరు మంత్రుల ప్రసంగాలూ స్ఫూర్తివంతంగా ఉండటమేగాక - ప్రభుత్వం చైతన్యంతో వుంటే పనులు ఎలా జరుగుతాయో స్పష్టం చేశాయి.

ఇంటర్నెట్‌లో తెలుగు వినియోగంపై ఇంతవరకూ జరిగిన కృషికి చొరవ తీసుకొని ప్రభుత్వపరంగానేకాకుండా, వ్యక్తిగతంగాకూడా ఆర్థికంగా, పాలనాపరంగా సర్వసౌకర్యాలూ సమకూర్చి నేతృత్వం వహించిన మంత్రి శ్రీ పొన్నాల లక్ష్మయ్య తెలుగు భాషోద్యమం నిరంతరంగా సాగాలి అని పిలుపు ఇచ్చారు. డిసెంబర్‌లోగా యూనికోడ్‌లో స్వేచ్ఛగా వినియోగించుకోగల ఆరు అందమైన అక్షర శైలలు (ఫాంట్లు) వస్తున్నాయనీ సెల్‌ఫోన్‌లో, కంప్యూటర్‌లో యూనికోడ్‌తో ఇంటర్నెట్‌లో తెలుగును పూర్తిగా వినియోగించుకోగల స్థాయికి మనం త్వరలోనే చేరుకుంటామని చెప్పారు. ప్రపంచ స్థాయి గుర్తింపుగల భాషగా తెలుగుకు గౌరవాన్ని తెచ్చుకొందామని అన్నారు. మంత్రి శ్రీ లక్ష్మయ్యగారిని ఘనంగా సన్మానించారు.

తెలుగుకు ప్రభుత్వంతో ముడిపడిన అన్ని విషయాల్లోనూ శ్రీ బుద్ధప్రసాద్‌తోపాటు శాయశక్తులా కృషి చేస్తున్న ఆచార్య శ్రీ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ ఈ సభలోఉన్న విద్యాశాఖామంత్రిగారిని ఉద్దేశించి కొన్ని కీలక విజ్ఞప్తులు చేశారు. తెలుగును తప్పనిసరిగా బోధించాలంటున్న జి.ఒ.నెం. 86 అమలు గురించి, ఇంటర్మీడియట్‌లో తెలుగు బోధన గురించీ మంత్రిగారు కలిగించుకోవాలనీ, తెలుగుకు న్యాయం చెయ్యాలని కోరారు. ఇది వెంటనే ఫలితాన్నిచ్చింది. మంత్రి శ్రీ కొలుసు పార్థసారథిగారు ప్రసంగిస్తూ శ్రీ యార్లగడ్డ ప్రస్తావించిన అంశాల్లో పాలనాపరంగా చర్యలు తీసుకొంటానన్నారు. అంతేగాక, వృత్తివిద్యా కోర్సుల్లో కూడ మాతృభాషను తప్పనిసరి చెయాల్సిన అవసరాన్నీ, పోటీ పరీక్షల్లో అర్హతకు తెలుగు సబ్జెక్టులో వచ్చే మార్కుల్నికూడా కలపాలనీ మంత్రిగారు అన్నారు. ఉద్యోగాలకు కూడా ఇదే పద్ధతి వర్తించాలన్నారు. నెలాఖరులోగా విద్యాశాఖకు సంబంధించి, తెలుగు అమలు, సంబంధిత విషయాల పరిశీలన కోసం సంఘాన్ని ఏర్పాటు చేస్తానని సభలో వాగ్దానం చేశారు. కేవలం విజయోత్సవ సభగా ఏర్పాటు చేసినా, ఈ సభ - మున్ముందు మరికొన్ని విజయాలకు మార్గాన్ని సుగమం చేయడం విశేషం. మంత్రులు శ్రీ పొన్నాల లక్ష్మయ్య, శ్రీ కొలుసు పార్థసారథిగార్లతోపాటు కీలకసారథులు శ్రీ మండలి బుద్ధప్రసాద్, శ్రీ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్‌గార్లకు భాషోద్యమం జేజేలు పలుకుతున్నది.

## వినమ్ర నివేదన ...



### ఎస్.పి.వై.రెడ్డి, బి.ఇ.,
**భారత పార్లమెంటు సభ్యులు**
**నంది సంస్థల అధినేత, నంద్యాల.**
**నడుస్తున్న చరిత్ర పోషకులు**

ఒకప్రక్క పోయినేడాది శ్రీకాళహస్తిలోని ఆలయ రాజగోపురం, నిన్నటికినిన్న గుంటూరు జిల్లా బాపట్ల లోని శ్రీ భావనారాయణ స్వామి ఆలయ రాజగోపురం మన కళ్లముందే కుప్పకూలిపోయిన సంగతి మనకు తెలుసు. దేవాదుల ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా త్రవ్వుతున్న సొరంగాల దెబ్బకు ప్రఖ్యాత చారిత్రక కట్టడం రామప్పగుడి సముదాయం బీటలు వారిపోతున్న సంగతి మన పత్రిక పాఠకులకు తెలిసిందే. దాని రక్షణకు ఉద్యమం జరుగుతున్నది. ఇప్పుడు పరిమితికి మించి ఇసుక క్వారీల తవ్వకం, రవాణాలో అక్రమాలవల్ల ప్రఖ్యాత అమరావతి దేవాలయ గాలిగోపురం, ప్రక్కనే ధరణికోటలో నిర్మాణమవుతున్న 100 అడుగుల బుద్ధవిగ్రహం కూలిపోయే ప్రమాదం ముంచుకొస్తోంది. పోలవరం ప్రాజెక్టులో మునిగిపోవచ్చునంటున్న పాపికొండల గతి ఏమికానున్నదో తెలియదు. మన రాష్ట్రమంతటా చారిత్రక కట్టడాల, పర్యాటక కేంద్రాల పరిస్థితి ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ప్రమాదపుటంచుల్లో ఉంది. మన చరిత్రను తెలిపే శిలాశాసనాలెన్నో పట్టించుకొనే నాథుడు లేక కనుమరుగవుతున్నాయి. భాష, సంస్కృతి రెండూ మన జాతి చైతన్యానికి సాక్ష్యాలు, ఆధారాలు. వీటినే పట్టించుకోని ప్రభుత్వాలు! సహించి వూరుకొనే ప్రజలు!! ఇదీ మన పరిస్థితి. భాషోద్యమం మెల్లగానైనా పుంజుకొంటున్న దశలో సంస్కృతీ పరిరక్షణోద్యమం కూడా పెద్ద ఎత్తున మొదలుకావలసిన అక్కర మన ముందుకు వచ్చింది. ఇక ఏమాత్రం జాగుచేయడానికి వీలులేదు.

**ఈ పత్రికలో రచయితలు వ్యక్తం చేసే అభిప్రాయాలు వారి స్వంతం. వారితో పత్రిక యాజమాన్యం, సంపాదకుడు ఏకీభవించవలసిన అవసరం లేదు.**

మన సాంస్కృతిక చిహ్నాలు మన కళ్లముందే కుప్పకూలడం మనం చూస్తున్న, చూడబోయే విషాదం...

మొన్న శ్రీకాళహస్తి, నిన్న బాపట్ల, రేపు రామప్ప, పాపికొండలు, అమరావతి గోపురం, బుద్ధవిగ్రహం.. ఇంకా ఎన్నో....



## లోపలి పుటలలో....


| | | |
|---|---|---|
| **సంపాదక హృదయం** : ప్రత్యేక మంత్రిత్వశాఖ తర్వాతే, ఏదైనా... | | 5 |
| **చూపు** : ఒక తరాన్ని చైతన్యశీలుర్ని చేద్దాం | **జయధీర్ తిరుమలరావు** | 7 |
| **తెలుగుసిరి** : ప్రాచీన భాషగా తెలుగు | **ఆర్వీయస్ సుందరం** | 9 |
| **ఇద్దరి తలపోతలు** | వెలుగు వెంకట సుబ్బారావు | 10 |
| **న్యాయపీఠం** : అభ్యర్థులకు జవాబు పత్రాలు... | ఎ. రామలింగేశ్వరరావు | 11 |
| **భాషా సాంకేతికత** : అంతర్జాల సదస్సు తేల్చిచెప్పిన నికరాంశాలు | | 13 |
| **పొంచివున్న ముప్పు** : రామప్ప దేవాలయం... | సంకేపల్లి నాగేంద్రశర్మ | 14 |
| **పొంచివున్న ముప్పు** : అమరావతి గాలిగోపురం... | వావిలాల సుబ్బారావు | 15 |
| ప్రత్యేకవ్యాసం:సుబ్బి(రంగస్థలంపై కనిపించని చిన్నమ్మి) | **ఛాయరాజ్** | 16 |
| **గోసంగి స్త్రీల గోస** | గంధం విజయలక్ష్మి | 18 |
| **కస్తూరి రంగని తెలుగింట నిలిపిన అల్లూరి...** | **జి.వి. పూర్ణచంద్** | 19 |
| **స్పందనలు** | | 20 |
| **మాండలిక కత** : మాట్లాడే గుల్లోంకాయ | గౌనోళ్ల సురేశ్‌రెడ్డి | 23 |
| **క్లాసికల్ (మేలిమి) తెలుగు పరిశోధనాసంస్థ...** | సామల రమేష్‌బాబు | 26 |
| **ప్రాచీనభాషగా తమిళానికి ఒనగూడిన ప్రయోజనాలు** | | 28 |
| **ప్రాచీనభాషగా తెలుగుకు గుర్తింపువచ్చిన తర్వాత..** | **కస్తూరి విశ్వనాథం** | 29 |
| **వ్యాఖ్యానం** : బాలలకు భయంలేకుండా చదువుకునే.. | చలసాని నరేంద్ర | 31 |
| **మార్గ 'సిరా'** : ఆ చరిత్ర తెల్లసిరాతోనా?! | **జాన్సన్ చోరగుడి** | 32 |
| **నల్లమలలో చెంచు ప్రపంచం బతుకు కతలు... 9** | తోకల గురవయ్య | 33 |
| **సందర్భం** : జాతీయ పురస్కారాల కోసం.... | సంకేపల్లి నాగేంద్రశర్మ | 35 |
| మన పరిసర విజ్ఞానానికి మన తల్లినుడే ఆధారం | **పూదోట శౌరి** | 37 |
| **మహిళలకోసం** : వృద్ధులపట్ల నిర్లక్ష్యం తగదు | **విజయ బక్ష్** | 39 |
| **తెలుగు నుడి** : తెనుగు - తోబుట్టువులు - 5 | **మారేపల్లి రామచంద్రశాస్త్రి** | 41 |
| **మన్నన** : సాహిత్యనిధి - డా. మలయశ్రీ | | 45 |
| **పుస్తక సమీక్షలు** | | 46 |
| **గ్రంథాలయం** | | 48 |
| **సాహితీరంగ వార్తలు** | | 50 |


కవితలు : **ఈతకోట సుబ్బారావు, కత్తి పద్మారావు, మోపిదేవి విజయగోపాల్**    కార్టూన్లు : సరసి, శేఖర్

ఫొటోలు : **తమ్మా శ్రీనివాసరెడ్డి, రవీంద్ర**    కంప్యూటీకరణ : **లావేటి త్రివేణి, షాకీరా**

సంపాదకుడు : **డా॥ సామల రమేష్‌బాబు**


**నడుస్తున్న చరిత్ర**, **జి-2**, శ్రీవాయుపుత్ర రెసిడెన్సీ, హిందీ కళాశాల వీధి, మాచవరం, **విజయవాడ-520004**. *e-mails:* **ncharithra@rediffmail.com; ncharithra@gmail.com**
దూరవాణి: (కార్యాలయం) 0866 – 2439466    సంపాదకుడు : 98480 16136


రచయితలకు విజ్ఞప్తి : మీ రచనలతోపాటు, హామీ పత్రాన్ని తప్పక జతపరచాలి. ఆ రచన ఏ ఇతర పత్రిక పరిశీలనలో లేదనీ కేవలం నడుస్తున్నచరిత్రలో ప్రచురణకు మాత్రమే పంపుతున్నామని హామీ పత్రంలో వ్రాయాలి. మీ పేరు, పూర్తి చిరునామా, ఫోను నెంబరు తెలియపరచాలి.

## తమిళ కవిత్రయంలో ఇద్దరు తెలుగువారేనా?

**త**మిళంలో ఒక సామెత ఉంది. "భారతం చదివితే తెలుగులో చదవాలి. రామాయణం చదివితే తమిళంలో చదవాలి" అని. తెలుగు భారతం తమిళప్రజలలోపలికి కూడా ఎలాపోయిందో తెలుసుకోవడానికి ఇది మచ్చుతునక. తెలుగు భారతం అంటే కవిత్రయం వ్రాసిందే. తెలుగులో కవిత్రయం ఉన్నట్లే, తమిళం లోనూ ఒక కవిత్రయం ఉంది. వీరు ముగ్గురూ కంబర్, ఒట్టకూత్తర్, పుగళేంది. వీరు ముగ్గురూ మన కవిత్రయంలాగా ఒకే గ్రంథాన్ని వ్రాసినవారు కాదు. పైగా దాదాపు ఒకే కాలానికి చెందినవారు. కంబర్ రామాయణం వ్రాశాడు. ఈ రామాయణం పైన తమిళంలో అనేక విమర్శనాత్మక వ్యాఖ్యానాలు వెలువడ్డాయి. ఈ విమర్శల్లో కంబర్ తెలుగువాడు అనే ఒక వాదన కూడా ఉంది. తమిళనాడు కోయంబత్తూరు ప్రాంతాల్లోని లక్ష్మీమిల్స్ మేనేజింగ్ డైరెక్టర్ జి.కె. సుందరంగారు 'కంబర్ మండలి' అనే పేరుతో కంబరామాయణం ప్రచారం కోసం ఒక సంఘాన్నే నెలకొల్పాడు. ఆ సంఘం తరఫున ఒక పుస్తకాన్ని వెలువరించాడు. అందులో కంబర్ తెలుగువాడని, కమ్మవారి కులంలో పుట్టినవాడని ఉంటుంది. కంబర్ రామాయణం వ్రాయదలచుకొన్నప్పుడు అప్పటి చోళరాజు శివభక్తుడైనందువలన రామాయణ రచనకు ఒప్పుకోలేదని, అందువల్ల ఆయన వరంగల్లుకు వలస పోయి, కాకతీయుల ఆస్థానంలో ఉండి, అక్కడే రామాయణాన్ని రచించాడని ఇంకొక వాదం ఉంది. కాకతీయుల కాలంలోనే తెలుగులో వచ్చిన రంగనాథ రామాయణం, తమిళం లో వచ్చిన కంబరామాయణం ఒకదానిపై ఒకటి ప్రభావం చూపాయనే వాదన ఉంది. తమిళనాడు ముఖ్యమంత్రి జయలలితగారు ఒకనొక సందర్భంలో పత్రికాముఖంగానే కంబర్ తెలుగువాడని ప్రకటించిన సంగతిని 'ఈనాడు' ప్రచురించింది కూడా.

తమిళనాడులో ఒట్టకూత్తు అనే ఒక వీధినాటకం జరుగుతుంది. దీన్ని వడ్డెరలు ప్రదర్శిస్తుంటారు. ఇది ముఖ్యంగా పెరంబలూరు జిల్లా శెట్టకుళం గ్రామంలో పంగునిఉత్తిరం అనే పండుగరోజున ప్రదర్శిస్తుంటారు. దిండిగల్ జిల్లాలో ఒక తాలూకా కేంద్రం పేరు 'ఒట్టన్‌సత్రం'. తమిళంలో సరళం ద్విత్వంగా రాదు. తమిళులు ద్విత్వసరళాన్ని పలుకలేదు. కాబట్టి ఒడ్డెర అనే కులం ఒట్టెన అవుతుంది. కాబట్టి, ఒట్టకూత్తర్ కూడా తెలుగువాడే అని, ఒడ్డెర కులానికి చెందినవాడని కూడా ఒక వాదన ఉంది. కూత్తు అంటే వీధిభాగవతం. ఒట్టకూత్తు అంటే ఒడ్డెర్ల వీధి భాగవతం అని పేరు.

అవునా, నిజమేనా!?


తెలుగుజాతి పత్రిక

# నడుస్తున్న చరిత్ర

మాసపత్రిక

• స్వభాష • స్వదేశీ • స్వాభిమానం

భాషాసంస్కృతులనూ అనంత విజ్ఞానాన్నీ పెంపొందించుకొంటూ సమసమాజ నిర్మాణదిశగా ఉద్యమ చైతన్యంతో ముందుకుసాగే తెలుగుజాతి వేదిక.

సంపాదకుడు **డా॥ సామల రమేష్‌బాబు**

### • చందా వివరాలు •

| | | వ్యక్తులకు | సంస్థలకు |
|---|---|---|---|
| శాశ్వత చందా(ఒకేసారిగా) | : | రూ.1000 | రూ.2000 |
| 3 సం॥ (36 సంచికలు) | : | రూ.300 | రూ.500 |
| 1 సం॥ (12 సంచికలు) | : | రూ.120 | రూ.200 |

ఎం.ఓ. లేదా విజయవాడలో చెల్లునట్లు బ్యాంకు డి.డి.గా 'నడుస్తున్న చరిత్ర' పేర పంపాలి. చెక్కు పంపేట్లయితే అదనంగా రు.30 లు చేర్చి పంపండి.

ఆంధ్రా బ్యాంక్, మాచవరం, విజయవాడ ఆన్‌లైన్ అకౌంట్

**037111100000131**

### చందాదారులకు సూచనలు

మీ చందా కాలం ముగింపు తేదీ - పత్రిక కవరుమీద మీ చిరునామా పై భాగంలోనే ఉంటుంది. గమనించండి.

మీ చందా పూర్తయితే దయచేసి వెంటనే చందా పంపించండి. ఎం.ఒ.గాని డ్రాఫ్టుగాని పంపండి.

**చందాలు, రచనలు, ఉత్తరాలు పంపుటకు చిరునామా**

**నడుస్తున్న చరిత్ర**

జి-2, శ్రీవాయుపుత్ర రెసిడెన్సీ, హిందీ కళాశాల వీధి,
మాచవరం, విజయవాడ-520 004

దూరవాణి: *0866-2439466* సంపాదకుడు: *9848016136*

**చందాదారులుగా చేరండి. ప్రతినెలా పత్రికను పోస్టులో పొందండి**

**Subscription Rates for foreign countries :**
Per annum : U.S. $ 20 For 5 years : U.S. $ 100
Payable to *Nadustunna charithra* at vijayawada

Address for correspondence :
Nadustunna Charithra, G.2, Sri Vayuputra Residency,
Hindi College Street, Machavaram, Vijayawada - 520004.
Phone : 0866-2439466(Office) 9848016136(Editor)
e-mails: ncharithra@rediffmail.com
ncharithra@gmail.com

www.kinige.com

**End of Preview.**

**Rest of the book can be read @**

http://kinige.com/kbook.php?id=475